పల్లెల్లో అందని పశువైద్యం

- ఆస్పత్రుల్లో భర్తీకాని వైద్యులు, సిబ్బంది పోస్టులు
- పలుచోట్ల మూతబడిన వైద్యశాలలు
- ఆందోళనలో రైతులు


చేపూరులో మూతబడ్డ పశువైద్యశాల


లంపిస్కిన్ వ్యాధి బారిన పడిన లేగ దూడ

గుర్రంపోడు : మండలంలో పలు గ్రామాల్లో ఉన్న పశు వైద్యసేవలు సక్రమంగా అందడం లేదు. పశు వైద్యశాలలు ఉన్నప్పటికీ అందులో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలకేంద్రంతోపాటు కొప్పోలు, పిట్టలగూడెం, జూనూతుల, చేపూరు గ్రామాల్లో పశువైద్యశాలలు ఉన్నప్పటికీ వీటిలో పిట్టలగూడెం, చేపూరు గ్రామ పశువైద్యశాలల్లో సిబ్బంది కొరతతో పదేళ్లుగా మూతబడి ఉన్నాయి. జిల్లాలోనే అతిపెద్ద మండలంగా 37 గ్రామ పంచాయతీలతో ఉన్న ఈ మండలంలో ఉన్న ఐదు పశువైద్యశాలలో అంతంత మాత్రం సేవలతో మూగజీవాలకు వైద్యసేవలు అందని పరిస్థితి ఏర్పడింది.

సిబ్బంది కొరతతో..

మండలంలోని చేపూరు, పిట్టలగూడెం గ్రామ పశు వైద్యశాలలకు పక్కా భవనాలు ఉన్నా గత పదేళ్లుగా వైద్యులు లేక మూతబడి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన వారి స్థానంలో ఇంతవరకు కొత్త వారిని నియమించలేదు. మండలకేంద్రంలో డిప్యుటేషన్ పై వచ్చిన కంట్రాక్టు పశువైద్యాధికారితోపాటు ఇద్దరు పశువైద్యసహాయకులు ఉన్నారు. జూనూతులతో ఒక వైద్యాధికారితో మరో సహాయకుడు మాత్రమే ఉన్నారు. ప్రతి పశు వైద్యశాలతో వెటర్నరీ అసిస్టెంట్ ఉండాల్సి ఉండగా ఎక్కడా లేరు. మండలకేంద్రంలోని పశువైద్యశాల నుంచి ఆఫీస్ సబార్డినేట్‌ను పంపి కొప్పోలు పశువైద్యశాలను తెరిపిస్తున్నా మందుల పంపిణీకి మాత్రమే పరిమితమై అక్కడ పశు వైద్యుడు లేని కారణంగా చికిత్సలు అందడం లేదు.

విజృంభిస్తున్న వైరస్ వ్యాధులు

మండలంలో ప్రస్తుత సీజన్‌లో వైరస్ వ్యాధులతో మూగ జీవాలు అల్లాడుతున్నాయి. వీటి నివారణకు ముందస్తుగా టీకాలు వేయాల్సి ఉండగా పశు వైద్యసిబ్బంది కొరతతో అన్ని గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి టీకాలు వేసే పరిస్థితి లేదు. ప్రధానంగా ఆవులు, లేగ దూడల్లో లంపిస్కిన్ వ్యాధి విజృంభించి అనారోగ్యం పాలవుతున్నాయి. ఆవుల కాళ్ల గిత్తల్లో, మెడలపై వాపులతో కదలలేని పరిస్థితుల్లో మూగ జీవాలు అల్లాడుతున్నాయి.

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామంలో దశాబ్ద కాలంగా పశువుల ఆస్పత్రి మూతబడి పశువైద్య సేవలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఈ గ్రామ రైతులు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డిని కలిసి పశువైద్యశాలను తెరిపించాలని కోరాం. గ్రామంలో లంపిస్కిన్ వ్యాధితో మూగ జీవాలు కదలలేని స్థితిలో ఉన్నాయి.

– కొండమీది వెంకటయ్య, చేపూరు

అత్యవసర సేవలు అందిస్తున్నాం



ఇటీవల నియామకాలు అందుకున్న పశువైద్యులను మండలానికి కేటాయించే అవకాశాలు ఉన్నాయి. దీంతో వైద్యుల కొరత తీరనుంది. ఉన్న సిబ్బందితోనే అత్యవసర సేవలను అన్ని గ్రామాల్లో అందిస్తున్నాం. రైతులు అత్యవసర పరిస్థితుల్లో 1962 నెంబర్‌కు కాల్ చేసి మొబైల్ టీం సేవలను వినియోగించుకోవచ్చు.

– యామిని, పశువైద్యాధికారిణి, గుర్రంపోడు

ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి


సాయిబాబా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

మిర్యాలగూడ టౌన్ : ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం పట్టణంలోని స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మిర్యాలగూడ పౌర, ప్రజాస్వామిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సాయిబాబా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామిక సంఘాల ఐక్య వేదిక నేత బి. రామయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్యలు మాట్లాడారు. అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేత బక్కా శ్రీనివాస్‌చారి, డీటీఎఫ్ నేత డి. గణేష్, జేవీవీ నేత కందుకూరి సుదర్శన్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి నేత ఖాదర్, భారత్ బచావో నేత జి. ఉదయలతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ముకుందాపురంలో ఆర్థికసాయం అందజేస్తున్న డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి

త్రిపురారం : ఇటీవల నల్లగొండ సమీపంలోని కేశరాజు పల్లి వద్ద బైపాస్ రోడ్డుపై కారు ప్రమాదంలో నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ కఫీర్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. కాఫీర్ కుటుంబం పేదరికంలో ఉందని స్థానికులతో తెలుసుకున్న సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి శనివారం ముకుందాపురంలో మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పేద పిల్లల పైచదువులకు సైతం సాయం అంజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గండికోట యాదగిరి, సయ్యద్ జాని, షేక్ సలీం, షేక్ ఇబ్రాహీం, షేక్ జీనీమియా, షేక అక్బర్, బొడ్డుపల్లి శ్రీను, ముస్తఫా, హుస్సేన్, ఆశయ, శివ, వన్ చాలెంజ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం


ఒరిగిన విద్యుత్ స్తంభం


అడుగు భాగంలో విరిగిన స్తంభం

పెద్దవూర: మండలంలోని నీమానాయక్‌తండా సమీపంలో నాగార్జునసాగర్– హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ప్రమాదకరంగా మారింది. నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రం కావడంతో పాటు, జలాశయంలో పూర్తి స్థాయిలో నీటిమట్టం ఉండటంతో హైదరాబాద్‌తో పాటు దేశ నలుమూలల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. గత పదిహేను రోజుల క్రితం ఏదో గుర్తు తెలియని వాహనం నీమానాయక్‌తండా సమీపంలో రహదారి పక్కన ఉన్న 33/11 కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. దీంతో విద్యుత్ స్తంభం అడుగుభాగంలో విరిగిపోయి రెండు ముక్కలు అయ్యింది. అందులో సగానికి పైగా ఉన్న విరిగిపోయిన విద్యుత్ స్తంభం తీగల సాయంతో పూర్తిగా ఒరిగిపోయింది. ఒకవేళ గాలి దుమారం వస్తే విరిగిపోయిన భాగం కిందపడిపోతే సపోర్టుగా ఉన్న విద్యుత్ స్తంభాలు మూడు, నాలుగు విరిగిపోయే ప్రమాదం ఉంది. విద్యుత్ తీగలు కిందపడి రోడ్డుపై పడితే బారీగా ప్రాణనష్టం సంభవించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దసరా సెలవులతో ప్రజలంతా తమ సొంత గ్రామాలకు వెళ్తుండటంతో విద్యుత్ స్తంభం పూర్తిగా నేలవాలి తీగలు కిందపడితే ఊహించని ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని పలువురు వాహనదారులు, ప్రయాణికులు, రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి విరిగిపోయిన స్తంభానికి మరమ్మతులు చేపట్టి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అలరించిన బాలనాగమ్మ పౌరాణిక పద్యనాటకం


బాలనాగమ్మ నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలో శివశంకర నాట్య కళామండలి నిర్వాహకులు వలి ఆధ్వర్యంలో శనివారం రాత్రి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు వేసిన అలనాటి బాలనాగమ్మ చారిత్రక పౌరాణిక జానపద పద్య నాటకం పలువురిని అలరించింది. ఈ నాటకంలో మాయల పకీర్, బసవేశ్వరుడు మాయాజాలం, కార్యవర్ధి, బాలవర్ధి రాజు యుద్ధ సన్నివేశాలు, తిప్పడు, తలారి రాముడు, లచ్చి మంజరిలా హాస్యపు సన్నివేశాలు, బాలనాగమ్మ, సంగుపాత్ర పద్యాలు ఆటపాటలతో నాటకాన్ని ఆద్యాంతం రక్తి కట్టించాయి. గ్రామ పెద్దలు ప్రారంభించిన ఈ నాటకానికి ప్రముఖ హార్మోనిస్ట్ వినాయక రాజు దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు షేక్ సైదులు, ఉప్పు కృష్ణారావు, శివశంకర్‌రావు, బత్తిని ధర్మయ్యగౌడ్, షేక్ నజీర్, రామిశెట్టి రాంబాబు, శ్రీనివాసచారి, సైదులు, వీరమణి, అశ్విని, శాంతి, స్థానికులు వలి,జాని, సైదిరెడ్డి, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర


కొండమల్లేపల్లి : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


త్రిపురారం : పెద్దదేవులపల్లిలో..

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంట, సీఐటీయూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్ర శనివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మధుసూధనచారి, బన్నీ , రవి, యామిని జగన్, పులమ్మ, రఘు, వెంకన్న, రీషి, భువనేశ్వరీ, సతీష్, యామిని అరుణ, వై. వెంకటేశ్వర్లు, శేఖర్, సైదమ్మ, శోభరాజ్, శ్రీజ, శ్రీనివాస్‌సింగ్, రాము, వినయ్, శ్రీరామోజు వెంకటాచారి తదితరులున్నారు.

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని రవీంద్రనగర్ కాలనీలో గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలందుకుంటున్న దుర్గాదేవి చివరి రోజు రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమించ్చింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత దేవి మాలాధారణ స్వాములు శనివారం చివరి పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆదివారం ఉదయం కోలాటాలు, భక్తిపాటలతో ఊరేగింపుగా పలు వీదుల్లో తిరుగుతూ విగ్రహాన్ని నిమజ్జనం కోసం తరలించారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన భజనలు పలువురిని ఆకుట్టుకున్నాయి.


గుర్రంపోడు : కొప్పోలులో ..

చింతపల్లి : మండలంలోని గ్రామాల్లో ఆదివారం దుర్గామాత శోభాయాత్ర కనుల పండగ కొనసాగింది. మండల కేంద్రంలోని రాజరాజేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత కు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, బీజేపీ రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభాయాత్ర సందర్భంగా మహిళా కోలాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

గుర్రంపోడు : మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలు ఆదివారం ఘనంగా జరిగాయి. శోభాయాత్రలో పలువురు యువకులు ఉత్సాహంగా కేరింతలు, నృత్యాలతో పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్‌లో..

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో శ్రీ స్టార్ పేపర్స్ ప్లేట్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత విగ్రహాన్ని ఆదివారం పట్టణ పుర వీదుల గుండా శోభయాత్ర నిర్వహించారు. అంతకుముందు నిర్వహించిన లడ్డూ, అమ్మవారి చీర వేలం పాటలో రూ.21లక్షలు సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా శోభాయాత్రలో యువతులు, మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూజారులు భాస్కరశర్మ, అశోక్, కమిటి సభ్యులు శేఖర్, బాబు, ఆంజనేయులు, ఇద్దిరాములు, ఈదయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.


చింతపల్లి : దుర్గాదేవిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బాలు నాయక్


మిర్యాలగూడ అర్బన్ : పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు


మిర్యాలగూడ : దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


దేవరకొండ : వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్


చింతపల్లి : రావణ ప్రతిమ దహనంలో పాల్గొన్న ఎస్‌ఐ యాదయ్య


మిర్యాలగూడ : దసరా వేడుకల సందర్భంగా అలరించిన సాంస్కృతిక పోటీలు


పెద్దవూర : జమ్మి చెట్టును పూజిస్తున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, తదితరులు


డిండి: దసరా వేడుకల్లొ పాల్గొన్న ప్రజలు


నాగార్జున సాగర్ : జమ్మి వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు


హాలియా : జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న నాయకులు, భక్తులు


త్రిపురారం : దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు


మిర్యాలగూడ : ఎన్‌ఎస్పీ క్యాంప్‌లో

ప్రజల హక్కులకు భంగం కలిగిస్తే శిక్షార్హులే


ర్యాలీలో పాల్గొన్న సీఐ, ఎస్‌ఐ తదితరులు

నాగార్జునసాగర్ : ప్రజల హక్కులకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా శిక్షార్హులవుతరాని సమాచారహక్కు, మానవహక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతికుమార్ అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ విజయపురిటౌన్ పోలీస్ స్టేషన్‌లో సమాచారహక్కు, మానవహక్కుల సమితి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినం , సమచార హక్కు చట్టం అమలు దినోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బీసన్న, ఎస్‌ఐ సంపత్‌గౌడ్‌ల సమక్షంలో కేక్ కట్ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సమితి కార్యదర్శి నజీర్, దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శత్రునాయక్, రాందాస్, భద్రయ్య, విజయ్, బాలకాశి, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కోటయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన కాంగ్రెస్ సేవాదళ్ జాతీయ నేత దాసరి కోటయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బెంజిమెన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గోవిందపురంలో నిర్వహించిన కోటయ్య వర్ధంతిలో ఆయన పాల్గొని స్మారకస్తూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సుభాష్, షర్మిల, రవికృష్ణ, రాణి, విమన్, నరసయ్య, పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు విద్యార్థి ఎంపిక


మహిందర్‌ను అభినందిస్తున్న క్లియో సంస్థ ప్రతినిధులు

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 10వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ అండర్–14 విభాగం నుంచి స్కూల్ గేమ్స్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు మిర్యాలగూడ పట్టణంలోని క్లియో స్పోర్ట్స్‌కు చెందిన కె. మహిందర్ ఎంపికయ్యారు. ఈనెల 14వ తేదీన గద్వేల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో ఆడనున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన క్లియో స్పోర్ట్స్ కు చెందిన మహిందర్‌ను సంస్థ ప్రతినిధి రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

భగవద్గీత జ్ఞానాన్ని అందించడమే లక్ష్యం


హాలియా : భక్త యోగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామ్ లక్ష్మణ్ దాస్ ప్రభు

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ భగవద్గీత జ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా భక్త యోగ కేంద్రం పని చేస్తుందని భక్త యోగ కేంద్ర నిర్వాహకుడు రామ్ లక్ష్మణ్‌దాస్ ప్రభు అన్నారు. ఆదివారం హరే కృష్ణ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన భక్త యోగ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికీ భగవద్గీత జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో భక్త యోగ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ జలపాటి రాఘవేంద్ర యోగ మాస్టర్ ఎండీ జానీ, చామకూరి లింగారెడ్డి, అనిల్‌రెడ్డి, జయవర్ధిని, రాహుల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఏజీ ప్రత్యేక పూజలు


దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఏఏజీ రజినీకాంత్‌రెడ్డి

పెద్దవూర : తెలంగాణ రాష్ట్ర అడిషనల్ అడ్వకేట్ జనరల్(ఏఏజీ) తేరా రజినీకాంత్‌రెడ్డి తన స్వగ్రామమైన పిన్నవూర గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో దసరా వేడుకలకు కుటుంబ సభ్యులతో హాజరై భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన జమ్మీ పూజకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో జమ్మీ చెట్టుకు పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు ఏఏజీ రజినీకాంత్‌రెడ్డితో ఫొటోలు దిగి సందడి చేశారు.

టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరమేష్

నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేశ్ యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఆదివారం నల్లగొండలోని సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు నిమ్మనగోటి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముప్పిడి మల్లయ్య, తంతెనపల్లి సైదులు, బి.సూర్యనారాయణ, సాయిబాబు, జలందర్ రెడ్డి, జానకిరెడ్డి, అర్రూరి జానయ్య, ఎల్.నగేష్, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి (నల్లగొండ): లతీఫ్‌షా ఉల్లా ఖాద్రీ ఉర్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నల్లగొండ పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్‌గౌడ్, ఇబ్రహీం, సయ్యద్ సమద్, ఇంతియాజ్ హుస్సేన్ చాన్‌బాయ్, జియా, సయ్యద్ ఇర్ఫాన్, ఇనందర్ ముతావలీ, సయ్యద్ సమీవుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సయ్యద్ ఉబేద్‌ఖాద్రి, తబరేజ్ ఖాద్రి పాల్గొన్నారు.